సత్యమేవ జయతే
సాక్షి
WWW.SAKSHI.COM
పేజీలు: 14+16 వెల: ₹ 5.00

# నాప్‌కిన్ వెండింగ్ మిషన్ వితరణ


శానిటరీ నాప్ కిన్ వెండింగ్ మిషన్‌ను అందజేస్తున్న దృశ్యం

**తిరుపతి (అలిపిరి):** తిరుపతి ప్రసూతి ఆస్పత్రికి గురువారం మెడికో అబ్రాడ్ సంస్థ ప్రతినిధులు శానిటరీ నాప్ కిన్ వెండింగ్ మిషన్‌ను ఇన్‌చార్జ్ సూపరింటెండెంట్ డాక్టర్ భారతికి అందజేశారు. ఈ సందర్భంగా డాక్టర్ భారతి మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో నిరక్షరాస్యులు ఇంకా నెలసరి సమయంలో క్లాత్ ఉపయోగిస్తున్నారన్నారు. దీంతో గర్భకోశ వ్యాధులు వస్తాయని హెచ్చరించారు. మెడికో అబ్రాడ్ సంస్థ డైరెక్టర్ లావణ్య మాట్లాడుతూ రూ. ఐదు నాణేన్ని మిషన్‌లో వేసి నాప్ కిన్ పొందవచ్చన్నారు. కార్యక్రమంలో యూరప్‌లోని గోమేల్ స్టేట్ మెడికల్ కళాశాల వైస్ డీన్ ఇహర్ పాల్ట్, రుయా అభివృద్ధి కమిటీ సభ్యులు చిన్నబాబు, ఆర్‌ఎంఓ డాక్టర్ శ్రీహరి పాల్గొన్నారు.

**Page No:- 5, Date: 22/06/2018, Friday**
**Chittoor Edition**